RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దిన పత్రిక

PUBLISHED FROM : TELANGANA ANDHRAPRADESH | సంపుటి: 11 | సంచిక : 446 | ఎడిటర్: చింతల రామకృష్ణ | శుక్రవారం, 26 జూలై, 2024 | పేజీలు: 8 | వెల: రూ.3/-

**మంచిమాట**

పైవారితో గౌరవంగా
సాటివారితో స్నేహంగా మెలగడం
కాదు, తనకన్నా తక్కువవారితో
మెలిగే తీరే వ్యక్తిత్వానికి
అద్దం పడుతుంది.

# రూ.2,91,159 కోట్లతో తెలంగాణ బడ్జెట్

- రెవెన్యూ వ్యయం: రూ. 2, 20, 945 కోట్లు
- మూలధన వ్యయం: రూ.33,487 కోట్లు
- వ్యవసాయానికి : రూ.72,659 కోట్లు
- ఎస్సి సంక్షేమం: రూ.33,124 కోట్లు
- ఎస్‌టి సంక్షేమం: రూ.17056 కోట్లు
- బిసి సంక్షేమం: రూ.9200 కోట్లు
- హైదరాబాద్ నగర అభివృద్ధికి: రూ.10000 కోట్లు

హైదరాబాద్ జూలై 25 : తెలంగాణ వచ్చిన తరువాత ఆశించిన అభివృద్ధి జరగలేదని, అప్పులు మాత్రం పది రెట్లు పెరిగాయని ఉపముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. శాసన సభలో ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. 'నా తెలంగాణ కోటి రతనాల వీణ అనే దాశరథి కవితతో' బడ్జెట్‌ను భట్టి ప్రారంభించారు. గత పదేళ్లలో అభివృద్ధి, సంక్షేమం సన్నగిల్లిందని, గత పదేళ్లలో అస్తవ్యస్త పాలన సాగడంతో అప్పులతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ప్రమాదకరంగా మారిందని పేర్కొన్నారు. ఉద్యమ ఆకాంక్షలు ఎక్కడ నెరవేర్చలేదని, గత ప్రభుత్వం ఆర్థిక క్రమ శిక్షణ పాటించలేదని, జీతాలు, పింఛన్ల చెల్లింపులకు కటకటలాడాల్సిన పరిస్థితి ఏర్పడిందని వివరించారు. గత ప్రభుత్వంలో నాయకులు బంగారు తెలంగాణ అంటూ ఉత్తర కుమార ప్రగల్భాలు పలికారని భట్టి ధ్వజమెత్తారు.గత ప్రభుత్వ విధానాలతో ప్రాజెక్టులు ఆశించిన ఫలితాలు ఇవ్వలేదని, దిద్దుబాటు చర్యలు చేపట్టి మేలైన ప్రాజెక్టులు నిర్మిస్తామని, ఇప్పటివరకు రూ.34,579 కోట్లు వివిధ పథకాలకు ఖర్చు చేశామని వివరించారు. హైదరాబాద్ చుట్టూ శాటిలైట్ టౌన్‌షిప్‌ల నిర్మాణానికి ప్రోత్సాహకాలు ఉంటాయన్నారు. కొత్త ప్రభుత్వ ఉద్యోగాల సృష్టి, నియామకాల్లో పారదర్శకతకు చర్యలు తీసుకుంటామని, త్వరలో నియామక ప్రణాళిక క్యాలెండర్ ప్రకటన ఇస్తామని భట్టి హామీ ఇచ్చారు. రైతు భరోసా సహా హామీలన్నీ త్వరలోనే అమలు చేసి తీరుతామని, బడ్జెట్ కేవలం అంకెల సమాహారం కాదన్నారు. బడ్జెట్ అనేది విలువలు, ఆశల వ్యక్తీకరణ కూడా వస్తుందని తెలియజేశారు.

## తెలంగాణబడ్జెట్ విశేషాలు:

తెలంగాణ బడ్జెట్: రూ.2,91,159 కోట్లు
రెవెన్యూ వ్యయం: రూ. 2, 20, 945 కోట్లు
మూలధన వ్యయం: రూ.33,487 కోట్లు
వ్యవసాయం: రూ.72,659 కోట్లు
ఎస్‌సి సంక్షేమం: రూ.33,124 కోట్లు
పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి: రూ.29,816 కోట్లు
నీటి పారుదల శాఖ: రూ.22,301 కోట్లు
విద్యారంగం: రూ.21,292 కోట్లు
ఎస్‌టి సంక్షేమం: రూ.17056 కోట్లు
ట్రాన్స్‌కో, డిస్కంలు: రూ.16,410 కోట్లు
వైద్య ఆరోగ్యం: రూ.11,468 కోట్లు
హైదరాబాద్ నగర అభివృద్ధికి: రూ.10000 కోట్లు
బిసి సంక్షేమం: రూ.9200 కోట్లు
హోంశాఖ: రూ.9,564 కోట్లు
ఆర్ అండ్ బి శాఖ: రూ.5790 కోట్లు
ప్రజాపంపిణీకి: రూ.3,836 కోట్లు
మెట్రో వాటర్ వర్క్: రూ.3,385 కోట్లు
జిహెచ్‌ఎంసి మౌలిక వసతుల కల్పన: రూ.3,065 కోట్లు
మైనార్టీ సంక్షేమం: రూ.3003 కోట్లు
స్త్రీ, శిశు సంక్షేమం: రూ.2736 కోట్లు
పరిశ్రమల శాఖ: 2762 కోట్లు
గృహజ్యోతి పథకం: రూ.2418 కోట్లు
పశుసంవర్థకం: రూ.1980 కోట్లు



శాసనసభలో ప్రవేశపెట్టనున్న 2024- 25 వార్షిక సంవత్సరం బడ్జెట్ ప్రతులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందజేసిన ఉపముఖ్యమంత్రి ఆర్థిక శాఖ మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు

మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు: రూ.1500 కోట్లు
ఆర్ఆర్ఆర్ ప్రాజెక్టు: రూ.1525 కోట్లు
అడవులు, పర్యావరణం: రూ.1064 కోట్లు
రూ.500 గ్యాస్ సిలిండర్ పథకం: రూ.723 కోట్లు
ఉద్యానవనం: రూ. 737 కోట్లు
ఐటి రంగం: రూ.774 కోట్లు
హైడ్రా సంస్థ: రూ.200 కోట్లు
పాతబస్తీ మెట్రో విస్తరణ: రూ.500 కోట్లు
హెచ్‌ఎండిఎలో మౌలిక వసతుల కల్పన: రూ.500 కోట్లు
విమానాశ్రయ వరకు మెట్రో విస్తరణ: రూ.100 కోట్లు
మల్టీ మోడల్ సబర్బన్ రైల్ ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్: రూ.50 కోట్లు

# దేశాన్ని ఏకతాటిపై నిలపడానికి కొత్త తరానికి అవకాశం

### అమెరికా అధ్యక్షుడు జో బైడెన్



వాషింగ్టన్ జూలై 25 : దేశాన్ని ఏకతాటిపై నిలపడానికి కొత్త తరానికి అవకాశం కల్పించడానికే తాను అధ్యక్ష రేసు నుంచి తప్పుకున్నట్లు అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ అన్నారు. తర్వాత తరానికి బాధ్యతలను అప్పగించడమే మేలైన మార్గమని భావించినట్లు వెల్లడించారు. అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేయడం లేదని ప్రకటించిన తర్వాత ఆయన తొలిసారి ప్రసంగించారు. ప్రమాదంలో ఉన్న ప్రజాస్వామ్యాన్ని రక్షించడం కంటే పదవులు ముఖ్యం కాదని చెప్పారు. యువ గళం వినిపించడానికి ఇదే సరైన సమయమని వెల్లడించారు. అమెరికా రాజకీయాల్లో స్పష్టమైన విభజన కనిపిస్తోందని.. దానికి స్వస్తి పలకాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు.నియంత, నిరంకుశుల కంటే కూడా దేశం గొప్పదంటూ పరోక్షంగా ట్రంప్‌పై విమర్శలు గుప్పించారు. ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ సమర్థురాలన్నారు. ఆమె అధ్యక్ష అభ్యర్థికి తగిన వ్యక్తి అని పునరుద్ఘాటించారు. డెమొక్రటిక్ పార్టీ నుంచి అధ్యక్ష అభ్యర్థిగా హారిస్ తగిన వ్యక్తి అని అన్నారు.అధ్యక్ష కార్యాలయాన్ని గౌరవిస్తానని చెప్పారు. అంతకంటే ఎక్కువగా దేశాన్ని ప్రేమిస్తున్నానని తెలిపారు. అమెరికా ప్రజలకు అధ్యక్షుడిగా పనిచేయడం తన జీవితంలో లభించిన గొప్ప గౌరవమని చెప్పారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని రక్షించడానికి ప్రజలంతా ఏకం కావాలని చెప్పారు.

ఈ క్లిష్టమైన పరిస్థితుల్లో పార్టీని ఏకం చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. అధ్యక్షుడిగా, అమెరికా భవిష్యత్తు కోసం రెండోసారి ప్రెసిడెంట్‌గా పోటీ చేసే సామర్థ్యం తనకు ఉందని నమ్ముతున్నాని చెప్పారు. కానీ ప్రజాస్వామ్యాన్ని రక్షించడంలో ఏది అడ్డురాకూడదని విశ్వాసం వ్యక్తం చేస్తున్నానని వెల్లడించారు.

# రాష్ట్ర బడ్జెట్లో పై మండిపడ్డ "డా.శిల్పా రెడ్డి"

- రాష్ట్ర బడ్జెట్లో మహిళలకు జరిగిన అన్యాయం పై మండిపడ్డ తెలంగాణ రాష్ట్ర బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలు "డా.శిల్పా రెడ్డి"



హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు అసెంబ్లీలో ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ "అబద్ధాల పుట్టా"18 ఏండ్లు నిండిన అమ్మాయిలకు ఉచితంగా స్కూటీలేవి ? రూ. 5 లక్షల విద్యాభరోసా కార్డు అన్నరు ఆ సంగతేంది? రాష్ట్రంలోని ప్రతీ మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్ అంటిరి మరి వాటి ప్రతిపాదనలేవి? నిధులెక్కడ? మహిళలకు ప్రతి నెలా రూ. 2,500 సాయం చేస్తామని చెప్పిన మీరు బడ్జెట్ లో నిధులెందుకు కేటాయించలేదు? పింఛనుదారులకు నెలకు రూ.4,000 పింఛను అని ఎన్నికల ముందు చెప్పిన్రు బడ్జెట్ లో ఆ ఊసేలేదు.. ఎన్నికల మేనిఫెస్టోలో, వివిధ సందర్భాల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన గ్యారంటీలను ఈ ఏడాదైనా నెరవేరుస్తారని ఆశించిన ప్రజలకు మొండి చేయే చూపిన్రు.అంతన్నారు. ఇంతన్నారు.. ఏవో అంకెలు6 చూపించి, జనానికి గొప్పగా చూపించారుబడ్జెట్ తో గతి తప్పి ప్రగతి మునకేయడమే తప్ప ఏం కనపడ్తలేదు.. అంగడికి పోయి గొంగడి తెచ్చినట్లు ప్రగతి తెచ్చే బడ్జెట్ ప్రకటిస్తామని అసెంబ్లీలో తెలంగాణ ప్రజలపై మరో గాడిద గుడ్డు మోపిండ్రు.. రాష్ట్ర ఆదాయానికి కేటాయింపులకు ఖర్చులకు పొంతనలేదు బడ్జెట్ పేరుతో చేస్తున్న అంకెల గారడివి జనం చూసి నవ్వుకుంటున్నారు.బట్టి మాటలన్నీ శుష్క వాగ్దానాలు శూన్య హస్తాలే ఏమో అంకెలు పేరు జనానికి గొప్పగా చూపిస్తామని రీతిలో అసెంబ్లీలో సినిమా చూపించిండ్రు తప్ప ఒరిగింది ఏమి లేదుముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని కేంద్ర ప్రభుత్వ పెద్దలను విమర్శించడం అధికారం కోసం వేరే పార్టీ ఎమ్మెల్యేలను లాక్కోవడం బుడిబుక్క మాటలు మాట్లాడడం తప్పా తెలంగాణ ప్రజల క్షేమం తెలంగాణ అభివృద్ధి కోసం ఆలోచించే విధానం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలో ఏమాత్రం లేదు అని అనిపిస్తుంది



# పంతులమ్మ అవతారమెత్తిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

న్యూ ఢిల్లీ జూలై 25 : నిత్యం అధికారిక కార్యక్రమాలతో బిజీ బిజీగా ఉండే రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పంతులమ్మ అవతారమెత్తారు ఢిల్లీలోని ఓ పాఠశాలకు వెళ్లి విద్యార్థులకు పాఠాలు బోధించారు.ఢిల్లీలోని ప్రెసిడెంట్స్ ఎస్టేట్‌లో ఉన్న డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ కేంద్రీయ విద్యాలయాన్ని గురువారం ఉదయం రాష్ట్రపతి సందర్శించారు. ఈ సందర్భంగా స్కూల్ బీలోని విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. ఓ తరగతి గదిలోకి వెళ్లిన ముర్ము.. విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఈ సందర్భంగా వారికి పలు ప్రశ్నలు సంధించారు. అదేవిధంగా పాఠశాలలో అందుతున్న విద్య, ఇతర సౌకర్యాల గురించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది.

# కేజ్రీవాల్, సిసోడియా, కవితల జ్యుడీషియల్ కస్టడీని పొడగించిన ఢిల్లీ కోర్టు



న్యూఢిల్లీ జూలై 25 : ఎక్సైజ్ స్కామ్ తాలూకు మనీ లాండరింగ్, అవినీతి కేసులో ఢిల్లీ కోర్టు ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ జ్యుడీషియల్ కస్టడీని గురువారం పొడగించింది. ఈడి దర్యాప్తు చేస్తున్న మనీలాండరింగ్ కేసులో జులై 31 వరకు, సిబిఐ దాఖలు చేసిన అవినీతి కేసులో ఆగస్టు 8 వరకు కేజ్రీవాల్ కస్టడీని ప్రత్యేక జడ్జీ కావేరి బవేజా పొడగించారు.మనీ లాండరింగ్ కేసులో ఆమ్ ఆద్మీపార్టీ నాయకుడు, ఢిల్లీ మాజీ ఉపముఖ్యమంత్రి మనీశ్ సిసోడియా, బిఆర్ఎస్ నాయకురాలు కె. కవిత , ఇతర నిందితుల జ్యుడీషియల్ కస్టడీని కూడా జడ్జీ జులై 31 వరకు పొడగించారు. నిందితులను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కోర్టు ముందు ప్రవేశపెట్టారు.సుప్రీం కోర్టు ఇదివరలో ఈడి కేసులో కేజ్రీవాల్ కు తాత్కాలిక బెయిల్ మంజూరు చేసింది. అయినా ఆయన ఇప్పటికీ తీహార్ జైలులో ఉన్నారు. కారణం ఆయన కేసులో బెయిల్ బాండ్ సమర్పించలేదు. ఆయన సిబిఐ కేసులో జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నారు.

# సచివాలయంలో ఘనంగా బోనాల పండగ

### హాజరైన మంత్రులు పొన్నం, కొండా సురేఖ, సి.ఎస్ శాంతి కుమారి



హైదరాబాద్, జూలై 25 : డా.బీఆర్ అంబేద్కర్ తెలంగాణా సచివాలయంలో బోనాల పండగ అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ బోనాల ఉత్సవాల సందర్బంగా సచివాలయంలోని నల్ల పోచమ్మ కు రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి లు పూజలు నిర్వహించారు. నల్ల పోచమ్మ అమ్మవారికి మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ , సీ.ఎస్ శాంతి కుమారి బోనం సమర్పించారు . సచివాలయంలోని నల్ల పోచమ్మ దేవస్థానం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ బోనాల పండగలో సచివాలయంలోని అధికారుల స్థాయి నుండి అన్ని స్థాయిల సిబ్బంది అత్యంత ఉత్సాహంగా పాల్గొన్నారు. డప్పు విన్యాసాలు, పోతరాజుల ప్రదర్శనల మధ్య పెద్ద ఎత్తున నిర్వహించిన ఊరేగింపులో పలు కళారూపాలకు చెందిన కళాకారులు పాల్గొన్నారు. వీరితోపాటు, నగరంలోని పలు పాఠశాలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు శ్రీనివాస రావు, మహిళా ఉపాధ్యక్షులు ఉమా నాగలక్ష్మి, చంద్రకళ, ప్రధాన కార్యదర్శి జయహరి గౌడ్, రామ్ సింగ్, యోగానంద్,జీ.ఎల్.ఎన్ రాజు తదితరులు హాజరయ్యారు.

# విద్యుత్ షాక్ తో పాడిగేదే మృతి.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి. టీ మాణిక్యం. సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం అలియాబాద్ గ్రామానికి చెందిన ఉస్మాన్ అనే రైతు పాడి గేదే గురువారం సాయంత్రం విద్యుత్ షాక్ తో మృతి చెందింది. దీంతో బాధితులు తన జీవనోపాధి కోల్పోయానని ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలో ఎక్కడ చూసినా ట్రాన్స్ఫర్ ల వద్ద పెన్షన్ లేకుండా వైర్లు వంకర ఇంకా తిరిగి ఉండడం మనుషుల ప్రాణాలు పోవటం గేదెల ప్రాణాలు పోవటం సర్వ సాధారణమైందని ఊరు ప్రజల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాంటప్పుడు విద్యుత్ శాఖ అధికారులు స్పందించి ట్రాన్స్ఫర్ ల బాధ్యత చూసుకొని కంచెలు వేయించాలని కోరారు. జీవనోపాధి కోల్పోయిన రైతు ఉస్మాన్ కు అధికారులు



స్పందించి తనకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

# ఏ ఐ టి యు సి లో చేరిన ఎం ఎల్ హెచ్ పీలు.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం. సంగారెడ్డి జిల్లాలోని ఏఐటియుసి లో చేరిన ఎం ఎల్ హెచ్ పిలు. సంగారెడ్డి జిల్లా కార్యవర్గ ఎన్నిక నేషనల్ హెల్త్ మిషన్లో పనిచేస్తున్న ఎంఎల్ హెచ్ పి లకు నెలకు 41 వేల జీతాన్ని ప్రభుత్వం చెల్లించాలని జిల్లా అధ్యక్షుడు నీరుడు సాయిలు అన్నారు. గురువారం సంగారెడ్డి ఐబి లో ఎం ఎల్ హెచ్ పీలు ఏఐటియుసి లో చేరి నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయిని ప్రసాద్ మాట్లాడుతూ ఎం ఎల్ హెచ్ పీ లలో ఎం బి బి ఎస్ వైద్యులతో పాటు, యునాని, ఆయుర్వేద డిగ్రీ చదివి నా వారిని చేర్చుకున్నారు. బీఎస్సీ నర్సింగ్ డిగ్రీలు పొందిన ఎంఎల్ హెచ్ పీ లకు నెలకు 29 వేల తక్కువ జీతం ఇస్తూ పనులు చేయించుకుంటున్నారని ఆయన ధ్వజమెత్తారు. పల్లె దావకానల్ కాకుండా పీహెచ్ లలో వీరిని విధులు నిర్వహించేందుకు డ్యూటీలు వేస్తున్నారని వాటిని తక్షణమే నిలిపివేయాలన్నారు. ప్రతినెలా ఒకటో తేదీన జీతాలు చెల్లించాలని 10 లక్షల హెల్త్ ఇన్సూరెన్స్ కల్పించాలని డిమాండ్ చేశారు. మిడిల్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ ఎం ఎల్ హెచ్ పిలు, జిల్లా కార్యదర్శిగా చంద్రకళ, జిల్లా అధ్యక్షుడిగా మురళి ఉపాధ్యక్షుడు విశాల్, కోశాధికారిగా నికిత జనరల్ సెక్రెటరీ రాని సంధ్యారాణి, మౌనిక, కమిటీ ఎగ్జిక్యూటివ్ నెంబర్లు రాజ్ కుమార్, శ్రీనివాస్, సంగమేశ్వరులను ఏకగ్రీవంగా ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు నీరుడు సాయిలు,ప్రధాన కార్యదర్శి బోయిని ప్రసాద్ ల ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు.

# జి.యం.ఆర్ వరలక్ష్మీ ఫౌండేషన్ ఆద్వర్యంలో "వన మహోత్సవం"




తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : చెట్ల పెంపకం పచ్చటి ప్రపంచాన్ని సృష్టిస్తోందనీ జి.యం.ఆర్ పోచంపల్లి ఎక్స్ప్రేస్ వేస్ లిమిటెడ్ ప్రాజెక్ట్ మేనేజర్ వెంకటరమణ అన్నారు. తూప్రాన్ మున్సిపల్ పరిదిలోని రావెళ్ళి గ్రామంలోనీ మహాత్మ జ్యోతిబాపూలే నర్సాపూర్ మరియు వెల్దుర్తి పాఠశాలలో "వన మహోత్సవం" కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జి.యం.ఆర్ సంస్థ వారు రెండు పాఠశాలలో పాఠశాలల ఉపాధ్యాయలు, వారి బృందం, విద్యార్థులతో కలిసి దాదాపుగా 50 మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు మేనేజర్ వెంకటరమణ మాట్లాడుతూ మొక్కలు నాటడం మన అలువాటుగా చేసుకోవాలని వాటిద్వారా మన ప్రకృతిని కాపాడకుకోగలగిన వారిమౌతామని, మొక్కలు నాటడం ఎంత ముఖ్యమో వాటి సంరక్షణ కూడా అంతే ప్రధానమైనదని విద్యార్థులకు సూచించారు. ఫౌండేషన్ ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ శ్రీనివాస్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని, మొక్కల సంరక్షణతోనే భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి అందడమే కాకుండా సకాలంలో వర్షాలు కురుస్తాయి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జి.యం.ఆర్ పోచంపల్లి ఎక్స్ప్రేస్ వేస్ లిమిటెడ్ ప్రాజెక్ట్ మేనేజర్ వెంకటరమణ, పాఠశాలల ప్రిన్సిపల్స్ సంధ్యారాణి, వందన, ఏటీపీ అర్షియా తరుణం , ఉపాధ్యాయుల బృందం, విద్యార్థులు రక్షా సిబ్బంది పరమెడిక్ శ్రీనివాస్, డ్రైవర్ శ్రీనివాస్ జి.యం.ఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రీడలలో రాణించాలి.



వెల్దుర్తి జూలై 25 వాస్తవ తెలంగాణ పాఠశాల విద్యార్థులు విద్యార్థి దశ నుండి చదువు తో పాటు క్రీడలలో రాణించాలని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి ధర్మపురి అన్నారు.స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో సాఫ్ట్ బాల్ క్రీడను విద్యార్థులకు పరిచయం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల లో నూతనంగా సాఫ్ట్ బాల్ మైదానాన్ని ప్రారంభించారు. క్రీడాకారులకు భవిష్యత్తులో విద్యా ఉద్యోగ అవకాశాల లో ఈ క్రీడ ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ క్రీడలో పాల్గొని జిల్లా,రాష్ట్ర జాతీయ స్థాయిలో విద్యార్థులు రాణించాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు రంగా రెడ్డి శ్రీ రాజేశ్వర్ రావు ,శ్రీమతి భాగ్య లక్ష్మి ,శ్రీ హరి రంజన శర్మ ,ఫిజికల్ డైరెక్టర్ శ్యాం సుందర్ శర్మ మరియు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉచిత శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానం.




సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం సంగారెడ్డి, మెదక్ జిల్లాలకు చెందిన గ్రామీణ ప్రాంత యువకులకు హౌస్ వైరింగ్ లో ఉచిత శిక్షణ కోసం దరఖాస్తులు చేసుకోవాలని స్టేట్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ కేంద్రం డైరెక్టర్ రాజేంద్రప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శిక్షణకు రావాలి అనుకునేవారు సర్టిఫికెట్లు, ఆధార్, రేషన్ కార్డు, 5 పాస్ ఫోటోలతో. బైపాస్ రహదారిలోని కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఎంపికైన వారికి ఆగస్టు 5 నుంచి నెల రోజులపాటు శిక్షణ ఉంటుందని పేర్కొన్నారు. అభ్యర్థులు అందరూ సకాలంలో అప్లై చేసుకోవాలని ఆయన తెలిపారు.

# ఇసోజిపేట లో బోనాల పండగ



వాస్తవ తెలంగాణ న్యూస్ రిపోర్టర్ రవికుమార్‌లి పుల్కల్ ఆషాడ మాసం బోనాల పండుగ పుల్కల్ మండలంలోని రాయపాడు .ఇసోజిపేట పుల్కల్ .గ్రామాలలో అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. శివసత్తుల పూనకాలతో డప్పు చప్పుళ్ళ పోతురాజుల విన్యాసాలు ఇసోజిపేట. రాయపాడు. గ్రామాలు మార్మోగాయి అమ్మవారికి బోనాలు సమర్పించడానికి ఆడపడుచులు నెత్తి మీద బోనాలు ఎత్తుకొని వాడవాడల్లో తిరిగి పోతురాజులతో మట్టి కుండలో పరమాన్నం వండి బోనాలు సిద్ధం చేసి ఆలయానికి తరలివచ్చారు . డిల్లెం .బెల్లం పాటల మోతలతో శివసత్తుల పూనకాలు పోతురాజుల ఆటల మధ్య బోనాలు ఆలయానికి తరలివస్తుంటే ఇ సోజిపేట గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది మాజీ ఉపసర్పంచ్ ఎల్లయ్య భక్తులకు అసౌకర్యం కలగకుండా తగు ఏర్పాట్లు చేశారు. అనంతరం ఎల్లయ్య మాట్లాడుతూ అందరిని చల్లగా చూడాలని అలాగే వర్షాలు కురిపించి ప్రజలకు నీ దీవెనలు కుమ్మరించమని అమ్మవారిని వేడుకుంటున్నాను అని అన్నారు.

# బైక్ మెకానిక్ షో రూమ్ లో పోలీసుల తనిఖీలు




వెల్దుర్తి జూలై 25 వాస్తవ తెలంగాణ గురువారం వెల్దుర్తి లోని 3 బైక్ షో రూమ్స్ లలో వెల్దుర్తి యస్. ఐ సిబ్బంది తనిఖీ నిర్వహించగా తిరుమల బైక్ షాప్ లో 1 శ్రీ లక్ష్మి బైక్ షాప్ లో 3 ద్విచక్ర వాహనాలు ఎటువంటి డాక్యుమెంట్స్ లేకుండా లభించినవి. కావున అట్టి ద్విచక్ర వాహనాలను సీజ్ చేసి పి.యస్ కి తీసుకువచ్చారు అట్టి ద్విచక్ర వాహనాల యొక్క డాక్యుమెంట్స్ సమర్పిస్తేనే వాహనాలు వారికి అప్పగిస్తాము లేనిచో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కావున ఇంకెవరైనా డాక్యుమెంట్స్ లేని వాహనాలను విక్రయించినా లేదా కొన్నా కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటాం అని వెల్దుర్తి యస్. ఐ తెలిపినారు.

# విద్యుత్తు షాక్ తో గేదె మృతి



వెల్దుర్తి జులై 25 వాస్తవ తెలంగాణ మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం మానేపల్లి గ్రామానికి చెందిన శ్రీశైలం కు చెందిన పాడి గేదే రూ. 50 వేల విలువ గలది రెడ్డిగూడెం రోడ్డు వద్ద సింగిల్ ఫేస్ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ కు తగిలి మృతి చెందింది పాడి గేదే ఇచ్చే పాలపైనే తమ జీవనాధారం కొనసాగుతుందని విద్యుత్ శాఖ వారి నిర్లక్ష్యం వల్లనే ఈ ప్రమాదం జరిగిందని తనకు విద్యుత్ శాఖ వారు పరిహారం చెల్లించాలని శ్రీశైలం డిమాండ్ చేస్తున్నారు

# కేంద్ర మంత్రి నీ సన్మానించిన మనోహరాబాద్ బిజెపి నాయకులు

మనోహరాబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : కేంద్ర ఓం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ నీ కలిసిన మనోహరాబాద్ మండలానికి చెందిన బిజెపి నాయకులు మెదక్ జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యదర్శి భాష బోయిన చంద్రశేఖర్ ముదిరాజ్ . మాది రాష్ట్ర సర్పంచ్ల ఫోరం ఉప అధ్యక్షులు నత్తి మల్లేష్ ముదిరాజ్ లు ఢిల్లీ రాష్ట్రపతి భవన్ నార్త్ బ్లాక్ లోని కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వారికి పూల బొకేతో శుభాకాంక్షలు తెలిపి శాలువతో ఘనంగా సత్కరించారు . అనంతరం వారికి మండలంలోని పలు అంశాలను తెలిపి వాటిపై చర్చించినట్లు తెలిపారు . అనంతరం వారితో మాట్లాడిన బండి సంజయ్ కుమార్ మెదక్ జిల్లాలో బిజెపి పార్టీ



బలోపేతానికి కష్టపడిన కార్యకర్తలకు మాత్రమే ప్రతిఫలం ఉంటుందని అందుకు మీలాంటివారు మరింత కృషి చేయాలని తెలిపారు. అనంతరం ఢిల్లీలో పలువురు కేంద్ర మంత్రులను కలిసినట్టు వారు తెలిపారు. వీరితోపాటు పలువురు మండల జిల్లా నాయకులు పాల్గొన్నారు

# వడియారం,పాఠశాలలో బోనాలు జాతర.



చేగుంట,వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి సోమ ప్రవీణ్:శిక్షా సప్తాహ్ రోజువారీ కార్యక్రమంలో ,భాగంగా 4 వ రోజు సాంస్కృతిక కార్యక్రమం భిన్నత్వంలో ఏకత్వం నిర్వహణలో,జిల్లా వడియారం పాఠశాలలో, బోనాలు జాతర నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థినిలు బోనాలు విద్యార్థులు పోతురాజు వేశాదారణాలతో అలరించారు .ప్రధానోపాధ్యాయురాలు లీలావతి,సునీత ,హెలెన్, .శ్రీనివాస్. ధనంజయ, కరుణ సంతోషి, . సునీత, .బక్కప్ప,.రాజు,. మనిరామ్, .జగదీశ్వర్, .శ్రీనివాస్,. పద్మ, .శ్రీనివాస్ , గౌడ్ ,.శ్రీనివాస్, .నాగరాజు,.కృష్ణమూర్తిలతీఫ్ షరీఫ్ పాల్గొన్నారు.

# బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి సంప్రదాయం


**- మేడ్చల్ మండల మాజీ జడ్పిటీసీ జే.కే.శైలజహరినాథ్**




మేడ్చల్ వాస్తవ తెలంగాణ మేడ్చల్ పట్టణంలోని ఎస్ ఎస్ జీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన బోనాల వేడుకలలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జే.కే.శైలజహరినాథ్ మాట్లాడుతూ ఆషాడ మాసంలో కనకదుర్గమ్మ, ముత్యాలమ్మ, పోచమ్మ, ఎల్లమ్మ, కట్ట మైసమ్మ, పోలేరమ్మ ఇలా వివిధ రూపాలలో ఉన్న అమ్మవార్లకు ఇష్ట నైవేద్యాలను, పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేస్తారని ఆమె తెలిపారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సామ రాధాకృష్ణ మాట్లాడుతూ పట్టణాల నుంచి పల్లెల దాకా బోనాలను అన్ని వర్గాల ప్రజలు వారి వారి సాంప్రదాయాల ప్రకారం నైవేద్యాలను అమ్మవారికి సమర్పిస్తుంటారని బోనాలను అమ్మవారికి సమర్పించిన అనంతరం అమ్మ దయ, కరుణ ఉండాలని అమ్మవార్లను వేడుకుంటారని అయన విద్యార్థిని, విద్యార్థులకు తెలిపారు. ఈ సందర్భంగా బోనాల వేడుకలను పాఠశాలలో అత్యంత అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకుడు సత్యనారాయణ, పాఠశాల వైస్ ప్రిన్సిపల్ శ్రీలక్ష్మి, మేడ్చల్ పురపాలక సంఘం వైస్ చైర్మన్ చీర్ల రమేష్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రోజు వర్షాలు దోమలతో జాగ్రత్త.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి మాణిక్యం: సంగారెడ్డి జిల్లాలో తెలంగాణలో వర్షాల నేపథ్యంలో రోజు కురవడంతో మలేరియా, డెంగి, చికెన్ గున్న వంటి రోగాలు ప్రభలే ప్రమాదం ఉందని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇంటి డోర్లు, కిటికీలను మస్కట్ నెట్స్ తో క్లోజ్ చేయాలి, మస్కట్ కాయల్స్ లిక్విడ్స్ పిల్లలకు దూరంగా ఉంచాలి. ప్రతి ఫ్రైడే నా డెడ్ గా పాటించి ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి. కాచి చల్లార్చిన నీటిని తాగాలి, చేతులు శుభ్రంగా కడుక్కోవాలి వారం నుంచి కురుస్తున్న వానలకు ఇప్పటికే కొందరు జరాలతో బాధపడుతున్నారు. విధుల్లో నిలిచిన నీటిలో దోమలు పెరుగుతాయి దీంతో వైరల్ ఫీవర్లు మలేరియా డెంగు వ్యాపించే



ప్రమాదం ఉంది చెరువులో కొత్తనీరు మురికి నీరు వస్తుంది. కలుషిత నీటితో అధికారం వ్యాపించి టైం ఇది. అందుకే దోమతెరలు వాడండి పిల్లల్ని వానలో తడవనివ్వకండి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచండి.

# విద్యార్థులకు తరగతి వారిగా సామర్థ్యాలు నేర్పించాలి.

సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్: సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం ఉన్నత పాఠశాల పెద్దాపూర్, ప్రాథమిక పాఠశాల ఆకస్మికంగా సందర్శించడం జరిగింది. పాఠశాలలో విద్యార్థులకు తరగతి వారీగా జరుగుతున్న బోధన పద్ధతులను పరిశీలించి, వారి తరగతి స్థాయిలో అన్ని అంశాలను నేర్చుకునే విధంగా చూడాలని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు అదేవిధంగా పాఠశాలలో జరిగిన మనఊరు-మనబడి



పనులను కూడా పరిశీలించడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కృష్ణయ్య, గోపినాయక్, సిఆర్పి రాజేశ్వర్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# ఆరూరులో ఆషాడ మాస బోనాల అంగరంగ వైభోగంగా ఉత్సవాలు



సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్: సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని బుధవారం సదాశివపేట మండలంలో ఆరూరు గ్రామంలో బోనా ల పండగను అంగరంగ వైభవంగా నిర్వహించారు గ్రామంలోని మహిళలందరూ గ్రామదేవతకు ప్రజలు నిర్వహించి బోనాలకు అలంకరణ చేపట్టి గ్రామంలోనివి ధివిధిని బోనాల ఊరేగింపుగా చేపట్టారు పోతురాజుల విన్యాసాలు శివశక్తుల పూనకాలు యువకులు డిజే పాటలతో బోనాల ఊరేగింపు నిర్వహించారు గ్రామ దేవతలను దర్శించుకుంటూ దుర్గమ్మ మందిరం వరకు చేరుకుని అమ్మవారినికి ఒడి బియ్యం పోసి అమ్మవారిని దర్శించుకున్న ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ నాయి కోటి మధు మాజీ ఎంపిటిసి లలిత నాయకులు యాదగిరి జనార్ధన్ సతీష్ అనంతి విటల్ బసవరాజ్ నాగేష్ మాన య్య అంజయ్య గ్రామ వార్డు మెంబర్ గ్రామ పెద్ద యువకులు మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు

# బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు వీడ్కోలు సమావేశం

## సమాజానికి ఉత్తమ విద్యార్థులను తయారు చేసిది ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉంది. డి.అంజయ్య మండల విద్యాధికారి.




సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్: సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలంలోని కంబాలపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం సాయంత్రం పదోన్నతి పై మరియు బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. సమాజానికి ఉత్తమ విద్యార్థులను తయారు చేసేది ఉపాధ్యాయుల చేతిలోనే ఉందని మాజీ మండల విద్యాధికారి డి అంజయ్య తెలిపారు ఆరు సంవత్సరాలు పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేసిన సురేందర్ భౌతిక వనరులను సమకూర్చి మరియు విద్యార్థులకు ప్రతి సంవత్సరం రాత సామాగ్రి అందించి ఉత్తమ బోధనకు కృషి చేశారని ఆయన తెలిపారు. పాఠశాలకు కావలసిన అన్ని సౌకర్యాలు కల్పిస్తామని ప్రస్తుత మండల విద్యాధికారి శంకర్ తెలిపారు. పదోన్నతి పై వెళ్లిన ఉపాధ్యాయులు సురేందర్ మరియు శ్రీనివాసులను బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు రేఖ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీహరి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్పర్సన్ పుణ్యవతి మాజీ పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ గ్రామస్తులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బ్యాంకర్లతో కలెక్టర్ వల్లూరు క్రాంతి సమావేశం.



సంగారెడ్డి వాస్తవతెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం పంట రుణాల మాఫీ పై బ్యాంకర్లతో సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బ్యాంకర్లతో కలెక్టర్ వల్లూరు క్రాంతి గురువారం సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎస్బిఐ, కెనరా, ఏపీజీవీబీ బ్యాంకులలో అత్యధికంగా రుణమాఫీ జరిగినట్లు తెలిపారు. రుణమాఫీ అయినా రైతులకు వెంటనే కొత్త రుణాలను అందించాలని సూచించారు. పంట రుణాల కేటాయింపులు ఇలాంటి జాప్యం చేయవద్దని కలెక్టర్ తెలిపారు. రైతులకు పర్సనల్ లోన్లను గాని వాళ్ళ భార్యల పేరు మీద ఉన్నటువంటి డాక్టర్ రుణాలు గాని ఉన్నట్లయినటువంటి సంఘం గ్రూపులకు వాళ్ల పేరు మీద పడ్డారు ఉంటే వాటికి వీటికి పొంతన లేకుండా పంట రుణాలు అందించేలా చూడాలని బ్యాంకర్లకు ఆదేశించారు. కొంతమంది బ్యాంకర్లు డాక్టర్ రుణాలు ఉన్నాయి కాబట్టి పంట రుణం ఇవ్వమని చెప్పడం సరికాదని ఆమె తెలిపారు. రుణమాఫీ అయిన అర్హులందరికీ వెంటనే రుణాలు జపం చేయకుండా ఇవ్వాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి బ్యాంకర్లకు సూచించారు.

# రైతులను పొగుడుతూనే మోసం చేసిన ప్రభుత్వం ఎమ్మెల్యే చింత ప్రభాకర్.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ రైతులను పొగుడుతూనే వెన్నుపోటు పొడిచిందని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బడ్జెట్లో ముఖ్యమైన పథకాల ప్రస్తావన లేదని విమర్శించారు. బడ్జెట్లో దళితులకు, గిరిజనులకు మైనార్టీలకు మొండి చేయి చూపారని నిరుద్యోగ భృతి లేదు, విద్యా భరోసా లేదు, ఆత్మహత్య చేసుకున్న నేతన్నలు, ఆటో అన్నలను ఆదుకోవాలని మహనీయ కోణమే లేదు అని ఆయన తెలిపారు. అలాగే రైతుబంధు దళిత బంధు వాటి ప్రస్తావనే లేదని ఆయన తెలిపారు. బడ్జెట్ మొత్తం కట్టుకథల ఉందని పేర్కొన్నారు, అన్ని వర్గాలను ప్రభుత్వం మోసం చేసిందని ఆరోపించారు ఇకముందు మోసం చేస్తూనే ఉంటుందని కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడైనా మోసం చేస్తూనే ఉంటుందని ఆయన ఆరోపించారు.

# నేడు అసెంబ్లీ లో ప్రవేశ పెట్టిన రాష్ట్ర బడ్జెట్ లో



వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి ఆంజనేయులు మెదక్ అభివృద్ధికి నిధులు కేటాయించలేదని నిరసిస్తూ మెదక్ బీజేపీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ ఆధ్వర్యంలో బిజెపి శ్రేణులు రాందాస్ చౌరస్తాలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు..రాష్ట్ర బడ్జెట్ లో మెదక్ అభివృద్ధికి నిధులు కేటాయించకుండా గాడిద గుడ్డు చూపించారని రాష్ట్ర ప్రభుత్వం పై మండిపడ్డారు బిజెపి జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్.. రాష్ట్ర ప్రజలకు ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన వాటికి నిధులు కేటాయించకపోవడం దారుణం అన్నారు.. 18 సంవత్సరాలు నిండిన మహిళలకు స్కూటీలు ఇస్తామని, రైతులకు బోనస్ ఇస్తామని రాష్ట్ర బడ్జెట్ లో ప్రవేశపెట్టకపోవడం విడ్డూరంగా ఉందని అన్నారుమెదక్ రింగ్ రోడ్డు, శ్రీ వన దుర్గాదేవి దేవస్థానం అభివృద్ధికి నిధులు ఇవ్వకుండా వివక్ష చూపరానీ ఆగ్రహం వ్యక్తం చేశారు. నిజాం షుగర్స్ ఫ్యాక్టరీని తెరిపించడంలో ఎమ్మెల్యే చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ఫ్లాకార్డులు పట్టుకొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

# విద్యాభివృద్ధికి పరిశ్రమల చేయూత అభినందనీయం



జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్: జిన్నారం మండలం శివానగర్ గ్రామ ప్రాథమిక ఉన్నత పాఠశాలల విద్యార్థులకు హేటిరో పరిశ్రమ సహకారంతో నోట్ బుక్స్ బ్యాగ్స్ స్టేషనరీ సామాగ్రిని ఎంపీపీ రవీందర్ గౌడ్ అందజేశారు. విద్యాభివృద్ధికి తోడ్పాటును అందిస్తున్న హేటిరో పరిశ్రమ యజమాన్యాన్ని ఈ సందర్భంగా అభినందించారు. సోలక్పల్లి మాజీ సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి పాఠశాల మెయింటెనెన్స్ కొరకు సంవత్సరానికి 20వేల 5 సంవత్సరాలు అందిస్తానని ముందుకు వచ్చారు.

# 28 నుంచి మంబాపూర్ లో ఘనంగా అలీ అబ్బాస్ జాతర




గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్: సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం పంబాపూర్ గ్రామంలో అలీ అబ్బాస్ జాతర ఉత్సవాలను ఈ నెల 28వ తేదీ నుంచి 30వ తేదీ వరకు ఘనంగా నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 28వ తేదీ అలీ అబ్బస్ సవారి, 29వ తేదీ జాతర, 30వ తేదీ నిమజ్జనం కార్యక్రమాలను మూడు రోజులపాటు నిర్వహిస్తున్నట్లు గ్రామ మాజీ సర్పంచ్ శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ పద్మ కొండల్ రెడ్డి తెలిపారు.

# పోచమ్మ ఆలయంలో గోదావరి అంజిరెడ్డి ప్రత్యేక పూజలు



జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్: జిన్నారం మండల కేంద్రంలో గురువారం పోచమ్మ తల్లి బోనాల పండుగ ఉత్సవాలను గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా బిజెపి అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి పోచమ్మ తల్లి ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆమెను ఘనంగా సన్మానించారు. కార్యక్రమణంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ప్రతాప్ రెడ్డి మండల అధ్యక్షుడు జగన్ రెడ్డి మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# జిన్నారంలో బోనాల వేడుకలు



జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్: మండల కేంద్రమైన జిన్నారంలో పోచమ్మ ఆలయ బోనాల వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ప్రతాపరెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు రాజేందర్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్, మండల అధ్యక్షుడు జగన్ రెడ్డి నాయకులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న మొబైల్ తిరిగి అందజేసిన పోలీసులు

జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్: సంగారెడ్డి జిల్లా కాజిపల్లి న్యూ జర్నలిస్టు కాలనీలో శ్రీనివాస్ రెడ్డి అనే జర్నలిస్ట్ జనవరిలో తన మొబైల్ పోగొట్టుకున్నాడు. వెంటనే ఆన్లైన్ ద్వారా మొబైల్ పోయినట్లుగా కంప్లైంట్ చేశారు. ఈ బుధవారం బొల్లారం పోలీసులు లొకేషన్ ద్వారా ట్రేస్ చేసి తిరిగి శ్రీనివాస్ రెడ్డికి మొబైల్ ను అందజేశారు. మొబైల్ లభించడంతో శ్రీనివాస్ రెడ్డి పోలీసులకు ధన్యవాదాలు తెలిపారు.

# శాంతిభద్రతల పరిరక్షణ ప్రతి ఒక్కరిది బాధ్యత

## -ఎస్పీని కలిసిన బీజేపీ అసెంబ్లీ ఇంచార్జ్ పంజా విజయ్ కుమార్



వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి ఆంజనేయులు సమాజంలో శాంతిభద్రతలు కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని బీజేపీ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్, నిజాంపేట్ మాజీ జెడ్పీటీసీ పంజా విజయ్‌కుమార్ అన్నారు. గురువారం మెదక్ జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన ఎస్పీ ఉదయ్‌కుమార్ రెడ్డిని ఆయన మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ చట్టానికి సహకరించాలని ఎస్పీ కోరగా తామెప్పుడు శాంతిభద్రతల కోసం అహర్నిషలు కృషి చేస్తున్నామని.. ఇకపై సైతం తమ సహకారం ఉంటుందని హామీనిచ్చారు. అయన వెంట వెంట బీజేపీ సీనియర్ నాయకులు సుంకోజు రాజు, అల్లం మధు, ఆంకం శ్రీనివాస్, చోళ్ల పవన్, బుద్ధి ఆంజనేయులు, బాబు, సిద్దిరాంరెడ్డి, భరత్, రాజేంద్రప్రసాద్, నిజాంపేట్ ముద్దిరాజ్ సంఘం పట్టణాధ్యక్షుడు పంజా బాబు, జిపి స్వామి, జల పోచయ్య తదితరులున్నారు.

# స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో పిడీ,పీటీ ల సమావేశం



వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి ఆంజనేయులు మెదక్ జిల్లా విద్యాశాఖాధికారి, ఆదేశానుసారం ఈ నెల 27.07.2023, శనివారము రోజున మధ్యాహ్నం 1.30 గంటలకు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మెదక్ జిల్లా ఆధ్వర్యంలో జిల్లాలోని ఫిజికల్ డైరెక్టర్స్ మరియు పి.ఇ.టి.లకు సమావేశం నిర్వహించడం జరుగుతుందని మెదక్ జిల్లా పాఠశాల క్రీడల కార్య నిర్వాహక కార్యదర్శి రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలో గల ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల సమావేశ మందిరంలో నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లాలో క్రీడల నిర్వహణతో పాటు రాష్ట్ర స్థాయిలో నిర్వహించే క్రీడల ఎంపికపై చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. సమావేశానికి గౌరవ జిల్లా విద్యాధికారి శ్రీ రాధాకిషన్ ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. జిల్లాలో గల పి.డిలు మరియు పి.ఇ.టి. లు అందరూ సమావేశానికి తప్పకుండా హాజరుకావాలని రమేష్ గంగాల కోరారు.

# కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రనికి బడ్జెట్ కేటాయించాలి.ఐ ఎఫ్ టి యూ ఆధ్వర్యంలో నిరసన



రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్,పెద్దపల్లి జిల్లా(సూర్యమొబైల్ రాజు)గురువారం రోజు స్థానిక తిలక్ నగర్ సెంటర్ లో ఐ ఎఫ్ టి యూ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం తెలంగాణ కు బడ్జెట్ కేటాయంచకపోవడన్ని నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. అనంతరం ఐ ఎఫ్ టి యూ పెద్దపల్లి జిల్లా అధ్యక్ష కార్యదర్శి లు ఈదునూరి రామకృష్ణ ఈసం పల్లి రాజేందర్ లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి తలమానిక మైన సింగరేణి లాబాలలో దివిడెండ్ లు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం లు తీసుకుంటున్న కార్మికుల సౌకార్యాల కోసం కొత్త బావుల కోసం.ఎ లాంటి బడ్జెట్ కేటాయించక పోవడం అట్లాగే లక్షలాదిగా ఉన్న అసంఘటిత కార్మిక వర్గం కాంట్రాక్ట్ వర్కర్లు స్కీం వర్కర్లు కేంద్ర ఎన్డీఏ ప్రభుత్వ దృష్టిలో లేకుండా పోయారని వారు వాపోయారు,ఎన్నికలకు ముందు కాంట్రా క్టుకార్మికులను రెగ్యులర్ చేస్తం అని కాంట్రాక్ట్ వ్యవస్థ లేకుండా అందర్నీ రెగ్యులరైజ్ చేస్తామని మని సుప్రీంకోర్టు గైడ్లెన్స్ ప్రకారంగా సమాన పనికి సమాన వేతనం అమలు చేస్తాం అని ఎన్నికల ముందు నమ్మబలికిన ఎన్డీఏ ప్రభుత్వంబడ్జెట్ లో పెట్టకపోవడం సరికాదని వారు అన్నారు. అట్లాగే విద్యార్థులకు. కూడా ఎ లాంటి బడ్జెట్ కేటాయంచకపోవడం.సరి కాదని వారు అన్నారు. బడ్జెట్ లో వెంటనే కొత్త బావులకు అనుమతులు. మరియు బడ్జెట్ కేటాయించాలని.. కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలని విద్యార్థులకు 30%బడ్జెట్ కేటాయించాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో జిల్లా ఉపాధ్యక్షులు గుండేటి మల్లేష్. స్వామి. భూషణం. ప్రసాద్. శేఖర్. దేవయ్య. మైపాల్. మనోజ్. రాజు. పద్మ. అవినాష్. రమేష్. మల్లన్న తదితరులు పాలుగోన్నారు

# తల్లిదండ్రులు తమ పిల్లలకు వైద్యుల సలహాల మేరకు వ్యాక్సినేషన్ చేయించాలి...

## – శంకర్ పల్లి ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ రేవతి రెడ్డి.



శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్ తల్లిదండ్రులు తమ పిల్లలకు వైద్యుల సలహా మేరకు వ్యాక్సినేషన్ చేయించుకోవాలని శంకర్ పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ రేవతి రెడ్డి సూచించారు. గురువారం మున్సిపల్ పరిధిలోని బుల్కాపురంలో ప్రాథమిక పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు జేఈ వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ జే ఈ వ్యాక్సినేషన్ పిల్లలకు ఇవ్వడం వల్ల మెదడువాపు వ్యాధిని నివారించవచ్చని తెలిపారు. ఈ వ్యాక్సినేషన్ 5 సంవత్సరాల నుండి 15 సంవత్సరాలు లోపు పిల్లలకు వేయించాలని సూచించారు. సీజనల్ వ్యాధుల బారిన పడకుండా తల్లిదండ్రులు తమ పిల్లలను జాగ్రత్తగా పెంచాలని తెలిపారు. ఇండ్ల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ జూలకంటి లక్ష్మమ్మ రాంరెడ్డి, ఆసుపత్రి సూపర్వైజర్లు నాగరాజు, ఎండి. బన్సూర్ అలీ, స్వరూప, ఆశా వర్కర్లు శోభ, సావిత్రి, రేణుక, ఎం ఎల్ హెచ్ పి డాక్టర్ శోభ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వనజ, ఉపాధ్యాయులు లక్ష్మీనరసింహ, అన్నపూర్ణ విద్యార్థులు పాల్గొన్నారు.

# త్వరలోనే డబల్ బెడ్ రూములను మౌలిక సదుపాయాలు కల్పిస్తా...!

వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి ఆంజనేయులు డబుల్ బెడ్ రూం కాలనీలో సిసి రోడ్డు నిర్మాణం – అకామ్ సంస్థ ద్వారా మంచినీటిని అందించడం సంతోషం – డబుల్ బెడ్ రూంలలో నివసించే వారందరి సమస్యలను పరిష్కరిస్తా – మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్వ్వరలోనే మెదక్ పట్టణంలోని పిల్లికొట్టాల్ డబుల్ బెడ్ రూం కాలనీ సిసి రోడ్డు నిర్మాణం పనులు చేపడ్తానని నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. గురువారం ఆటోమెటిక్ క్లోరినేషన్ ఆన్ లైన్ మానటరింగ్, మున్సిపల్ సంస్థ ద్వారా ఏర్పాటు చేసిన సురక్షితమైన త్రాగునీటి కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డబుల్ బెడ్ రూం నందు త్వరలోనే సిసి రోడ్డు నిర్మాణ పనులు చేపడ్తామని ఆయన హామినిచ్చారు. డబుల్ బెడ్ రూం లలో నివసించే వారి సమస్యలను త్వరలోనే తీర్చుతానని ఆయన అన్నారు. ప్రజలకు స్వచ్ఛమైన నీరు అందిస్తున్న అకామ్ సంస్థ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ తొడుపునూరి చంద్రపాల్, కౌన్సిలర్ లు ఆవారి శేఖర్, దాయర లింగం, మేడి మధుసూదన్, లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు బొజ్జ పవన్, ఉప్పల రాజేష్, జీవన్ రావ్, మందుగుల గంగాధర్, పరుశురాం, బాని, సంతోష్, రాగి అశోక్, గోదల సాయి, నరేష్, సమీ, ఎస్.డి. క్రిష్ణ, లక్ష్మణ్, నాగరాజు, అమీర్, మన్నె సుదర్శన్, దుర్గప్రసాద్, పోచేందర్, సంగమేశ్వర్, అశోక్, ఆన్ మోల్ సంస్థ ప్రతినిధులతో పాటు మున్సిపల్ కమీషనర్ జానకి శ్రీరామ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# అంతా అంకెల గారడి

## బడ్జెట్ లో ఏమీ లేదు : మాజీ మంత్రి హరీశ్ రావు



హైదరాబాద్ : రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ పూర్తి ఆత్మస్తుతి, పరనిందగా ఉంది. ప్రజల ఆశలను వమ్ము చేశారు. హామీలకు కేటాయింపులు లేవు. ఆరు గ్యారంటీలకు కేటాయింపులు లేవు. అభివృద్ధి అగమ్య గోచరం. రాష్ట్రాన్ని తిరోగమనంలో నడిపే బడ్జెట్ ఇది. ఎన్నికల్లో గ్యారంటీల గారడీ.. ఇప్పుడు అంకెల గారడీ.వంద రోజుల్లో అమలు చేస్తామన్న ఆరు గ్యారంటీలకు బడ్జెట్లో కేటాయింపులేవీ? ఈ ప్రభుత్వ మొదటి బడ్జెట్లో ఎలాంటి దశా దిశాలేదు. ఏడాదిలో 2 లక్షలు ఉద్యోగాలన్నారు. బడ్జెట్లో ఆ ప్రసక్తి లేదు. మేం అప్పులు చేశామని నిందించారు. భట్టి 57 వేల కోట్లు అప్పు తెస్తామన్నారు. మా ప్రభుత్వం తెచ్చినదానికంటే 17 వేల కోట్లు ఎక్కువ తెస్తామన్నారు. భట్టి ఆరుగ్యారంటీలను తన బడ్జెట్లో పూర్తిగా మరిచిపోయారు. ఆరు గ్యారంటీల్లో మహిళలకు ఇస్తామన్న 2500 గురించి ప్రస్తావించలేదు. మహాలక్ష్మి పథకంపై బడ్జెట్ మహా నిరాశ కలిగించింది. 4 వేల ఫించన్ ఇస్తామని బాండు పేపర్ మీద రాశారు. మరి బడ్జెట్లో ఎందుకు ప్రస్తావించలేదు?అత్యంత పేదలైన అవ్వాతాతలు, ఒంటరి మహిళలు, వింతంతువులు, దివ్యాంగుల ఆశలను మీ ప్రభుత్వం నీరుగార్చింది. విద్యార్థులకు 5 లక్షల విద్యా భరోసా కార్డు ఇస్తామన్నారు. బడ్జెట్లో ఆ ప్రస్తావన లేదు. కొత్త రేషన్ కార్డుల ప్రస్తావన లేదు. జాబ్ క్యాలండర్, 4 వేల నిరుద్యోగ భృతి ప్రస్తావన కూడా లేదు. ఆటో కార్మికులకు 12 వేలు ఇస్తామని హామీ ఇచ్చి బడ్జెట్లో మొండిచేయి చూపారు. ఆత్మహత్యలు చేసుకుంటున్న చేనేత కార్మికులకు గుండు సున్నా చూపారు. గత ప్రభుత్వం హైదరాబాద్ అభివృద్ధిని నిర్లక్ష్యం చేసిందని అనడం అన్యాయం.
కేసీఆర్ అభివృద్ధి పనులను తమ ఘనతగా చెప్పుకుంటున్నది కాంగ్రెస్. దేశంలో తలసరి ఆదాయంలో 13 స్థానంలో ఉన్న తెలంగాణను మేం నంబర్ 1 స్థానంలో తీసుకొచ్చాం. తెలంగాణ తలసరి ఆదాయం 3 లక్షల 47 వేల 99 రూపాయలు అయితే , దేశ తలసరి ఆదాయం లక్షా 83 వేల 236 . అంటే రాష్ట్ర పౌరుడి తలసరి ఆదాయం దేశ తలసరి ఆదాయానికంటే 1 లక్ష 64 వేల 63 రూపాయలు ఎక్కువ. పదేళ్ల బీఆర్ఎస్ పరిపాలన ఫలితం. బీఆర్ఎస్ తొలిసారి అధికారంలోకి వచ్చినప్పుడు రాష్ట్ర స్థూల ఉత్పత్తి 4 లక్షల 51 వేల కోట్ల 580 కోట్లు. 2023-24 నాటికి అది 14 లక్షల 63 వేల 963 కోట్లు. అంటే మూడు రెట్లు పరిగింది. దేశం జీడీపీ కంటే 2 శాతం ఎక్కువ. తెలంగాణ వృద్ధి రేటు 11.9 శాతం కాగా దేశ వృద్ధి రేటు 9.1 శాతమే. తెలంగాణ గ్రోత్ రేటు బావుందని నీతి ఆయోగ్ కూడా మెచ్చుకుంది. వ్యవసాయానికి ఊతమిచ్చి కోటి 27 వేల మెట్రిక్ టన్నుల వరి దిగుబడిని 4 కోట్ల మెట్రిక్ టన్నులకు పెంచాం. పంజాబ్‌ను తలదన్ని ఎదిగామంటే కేసీఆర్ పనితీరు కారణం కాదా? పండిన పంట నిజం కాదా? మీ బడ్జెట్లో ఏదో చెప్పినంత మాత్రాన నిజాలు నిజం కాకుండా పోతాయా? బడ్జెట్లో గొల్ల కుర్మలకు మోసం చేశారు. గతేడాది 50 కోట్ల బడ్జెట్ పెడితే ఇప్పుడు సున్నా కేటాయించారు.

పింఛన్లు పెంచడం లేదని అర్థమైంది. గతేడాది 7335 కోట్లు పెడితే, ఇపుడు 7376 కోట్లు మాత్రమే పెట్టారు. ఈసారి కొత్త పింఛన్ ఇవ్వరని తేలిపోయింది.లి
ఆగస్ట్ 15 కల్లా రైతు రుణమాఫీ చేస్తామన్నారు. 31 వేల కోట్లు ఇస్తామన్నారు. కానీ బడ్జెట్లో 15470 కోట్లు మాత్రమే కేటాయించారు? ఈ నిధులతో ఒకేసారి మాఫీ ఎలా సాధ్యం?
రైతుబంధు స్థానంలో రైతుభరోసా అన్నారు. దాని ఊసు కూడా లేదు.
మైనారిటీలకు 4 వేల కోట్లని మేనిఫెస్టోలో చెప్పి వెయ్యి కోట్లు మాత్రమే కేటాయించారు.
ఐదేళ్లలో ప్రతి సంవత్సరానికి బీసీలకు 20 వేల కోట్ల ఇస్తామని చెప్పి 9 వేల కోట్లు మాత్రమే కేటాయించారు. ఇరిగేషన్‌కు కూడా నిధులు తగ్గించారు. పోయినేడాది మేం 26 వేల 825 కోట్లు కేటాయిస్తే ఇప్పుడు 22 వేల 300 కోట్లు మాత్రమే కేటాయించారు. దళితబంధు 10 లక్షల నుంచి 12 లక్షలకు పెంచుతామన్నారు. ఆ ప్రస్తావన కూడా లేదు. గిరిజన బంధులేదు.
ఉద్యోగులకు ప్రభుత్వం 5 డీఏలు బాకీ పడ్డది. బడ్జెట్లో ఆ ప్రస్తావన లేదు. పీఆర్సీ ప్రస్తావన కూడా లేదు.
కొత్త ఉద్యోగస్తులకు అవసరమైన కేటాయింపులు ఈ బడ్జెట్లో లేవు.
గత బడ్జెట్లో నేను చూపిన ఎక్సైజ్ ఆదాయం 18 వేల 470 కోట్లు. భట్టిగారు ప్రతిపాదించింది 25 వేల 617 కోట్లు. అంటే ఏడు వేల కోట్లు ఎక్కువ. గల్లీకో వైన్ షాప్ పెడతరారా?ఎక్సైజ్, వ్యాట్ కలుపుకుంటే 15 వేల కోట్ల ఎక్కువ ఆదాయం రాబడతామని చెప్పారు. అంటే తాగుబోతు తెలంగాణను తయారుచేస్తారా?
స్టాంపు డ్యూటీ ఆదాయం 14వేల 295 కోట్లని గత బడ్జెట్లో నేను ప్రతిపాదిస్తే భట్టి 18 వేల 228 కోట్లు అన్నారు. అంటే 4 వేల కోట్ల ఎక్కువ. భూముల విలువ, రిజిస్ట్రేషన్, పన్నుల భారం పెంచుతామని చెప్పకనే చెప్పారు. గ్రామ పంచాయతీలకు నిధులు కేటాయించడం లేదు.
నెలకు 7 వేల కోట్లను వడ్డీ కింద కడుతున్నామని సీఎం, భట్టి చెబుతున్నారు. వచ్చే ఏడాదికి చెల్లించాల్సిన వడ్డీ 17వేల 729 కోట్లని చూపించారు. ఏది నిజం, ఏది అబద్ధం?
గ్రామాలకు రోడ్లు, ట్రాక్టర్, డంప్ యార్డ్, వైకుంఠధామం వంటి సంకల సదుపాయాలు కల్పిస్తే మేమేమీ చేయలేదని అన్నారు. ఒక్క డాక్టర్ పోస్టును కూడా భర్తీ చేయలేదని భట్టి ఆరోపించారు. నా హయంలో 30 వేల పోస్టులను భర్తీ చేశానని సవాల్ చేస్తున్నా. మీ గౌరవాన్ని మీరే తీసుకుంటున్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రామకోటి రామరాజుకు ఘన సన్మానం

- 25 సంవత్సరాల సేవకు దక్కినదే భక్తిరత్న జాతీయ అవార్డు
- లయన్స్ క్లబ్ అధ్యక్షులు అన్నేబోయిన మల్లేశం గౌడ్





గజ్వేల్,వాస్తవ తెలంగాణ న్యూస్: సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజుకు ఇటీవల భక్తిరత్న జాతీయ గౌరవ పురస్కారం వచ్చిన సందర్భంగా గురువారం లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షులు అన్నేబోయిన మల్లేశం గౌడ్ ఆధ్వర్యంలో రామకోటి రామరాజుకు శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు అన్నేబోయిన మల్లేశం గౌడ్ మాట్లాడుతూ రామకోటి రామరాజు గారు ప్రజలను భక్తిమార్గం వైపు మల్లె విధంగా కృషి చేస్తూ ప్రతి వ్యక్తిచే రామనామాన్ని లిఖింపజేపిస్తూ ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రల వ్యాప్తంగా మరో భక్త రామదాసుగా మంచి గుర్తింపు తెచ్చుకున్న రామకోటి రామరాజుకు భక్తిరత్న జాతీయ అవార్డు రావడం ఎంతో గర్వకారణం అన్నారు. 25సంవత్సరాల నిర్విరామ కృషి, పట్టుదల అమోఘం అన్నారు.

ఈ కార్యక్రమంలో లయన్ నంగునూరి సత్యనారాయణ, లయన్ రావికంటి చంద్రశేఖర్, లయన్ దొంతుల సత్యనారాయణ, లయన్ గుడాల శేఖర్ గుప్త, తదితరులు పాల్గొన్నారు

## అతిగా మద్యం సేవించి మృతి

తాండూర్ మండలంలోని రేచిని రోడ్ గ్రామానికి చెందిన గాడి రాజు అతిగా మద్యం సేవించి మృతి చెందాడు. మృతుని భార్య బాగ్యా తెలిపిన వివరాల ప్రకారం గాడి రాజు మద్యానికి బానిసైయ్యాడని గురువారం అతిగా మద్యం సేవించి అపస్మారక స్థితిలోకి వెళ్ళగా వైద్యం కోసం బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకు వెళ్ళగా డాక్టర్ పరీక్షించి మృతి చెందినట్లు చెప్పారని తాండూర్ ఎస్ఐ కిరణ్ కుమార్ తెలిపారు. మృతుని భార్య బాగ్యా పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## జయముఖి ఇంజనీరింగ్ కాలేజ్ అధ్యపకునికి బెస్ట్ ప్లేస్ మెంట్ ఆఫీసర్ ఇన్ రురల్



స్థానిక జయముఖి ఆటానమస్ ఇంజినీరింగ్ కళాశాలలో తేది. 25.07.2024 గురువారం రోజున హైదరాబాద్ లో వివిధ కళాశాల ట్రైనింగ్ ప్లేస్ మెంట్ ఆఫీసర్లు తో హెచ్ ఆర్ తో సమావేశం జరిగింది. దానిలో జయముఖి కళాశాల ప్లేస్ మెంట్ ఆఫీసర్ కి గ్రామీణ ప్రాతం లో వివిధ విభాగాల ని విద్యార్థులు అత్యధికంగా ఉద్యోగ అవకాశాలు కల్పించారని డాక్టర్ శ్రీ రామ్ కి బెస్ట్ ప్లేస్ మెంట్ ఆఫీసర్ ని చారి సర్ దగ్గర నుండి తీసుకున్న రాని కళాశాల యాజమాన్యం ఒక పత్రికా ప్రకటన ద్వారా తెలియజేసి శ్రీ రామ్ ని అభినందించారు. ఈ సందర్భముగా కళాశాల యాజమాన్యం శ్రీ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో ప్రతి ఒక్కరూ ఇలాంటి అవకాశాలను అందిపుచ్చుకొని ప్లేస్ మెంట్ పొంది తల్లిదండ్రులు కలలను నిజం చెయ్యాలి మరియు ప్లేస్ మెంట్ ఆఫీసర్ చెప్పిన సూచనలు అమలు చేసుకుంటు ఉద్యోగ అవకాశం సాధించలని విద్యార్థులకు తెలియజేసి అవార్డు పొందిన శ్రీ రామ్ నిఅభినందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం శ్రీ చంద్ర శేఖర్ రెడ్డి. శ్రీ శంకర్ రెడ్డి కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి జానకి ,కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.పీ.శ్రీనివాస రావు అకాడమీ డీన్ డాక్టర్ హమీద్ పాషా, వివిధ విభాగాల అధిపతులు అవార్డు పొందిన డాక్టర్ శ్రీ రామ్ ని అభినందించారు.

## సీజనల్ వ్యాధులు సమర్థవంతంగా ఎదుర్కోవడానికి జిల్లా యంత్రాంగం సమాయత్తమై పనిచేస్తుంది

- రోగులకు మెరుగైన సేవలు అందించాలి
- ప్రజా ఆరోగ్య రక్షణ పై వైద్య శిబిరాల ద్వారా నివారణ మార్గాలు అన్వేషించాలి
- ఇంటింట సర్వే ద్వారా జ్వర పీడితులను గుర్తించి చికిత్సలు అందిస్తున్నాం
- వ్యాధులు కాలాన్ని దృష్టిలో పెట్టుకుని వైద్యాధికారులు తమ కర్తవ్యం బాధ్యతను చిత్తశుద్ధితో నిర్వహిస్తున్నారు
- పరిసరాల పరిశుభ్రతపై పగడ్బందీగా చర్యలు



వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి ఆంజనేయులు: వైద్య ఆరోగ్యశాఖ ద్వారా ప్రజలకు అందజేయు వైద్య సేవలు గురించి వివరించిన కలెక్టర్ రామాయణపేట మండలం సుతార్ పల్లి లో వైద్య శిబిరాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ సీజనల్ వ్యాధులను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి జిల్లా యంత్రాంగం సమాయత్తమై పనిచేస్తుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు గురువారం రామాయంపేట మండలం సుతార్ పల్లి లో వైద్య ఆరోగ్య శాఖ ద్వారా ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని కలెక్టర్ పరిశీలించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రామాయణపేట మండలంలో ప్రజలు సీజనల్ వ్యాధులతో బాధపడుతున్నారని క్షేత్రస్థాయిలో వైద్య ఆరోగ్యశాఖ ద్వారా హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేసి వైద్యాధికారులతో చికిత్సలు అందించడం జరుగుతుందని ప్రజలు ఎవరు అదే రేపడవద్దని చెప్పారు జ్వరాలు బారిన పడే ప్రజలకు రక్త నమూనాలను సేకరించి టెస్టుల ద్వారా వ్యాధుల నిర్ధారణకు వచ్చి తద్వారా చర్యలు చేపడతామని అన్నారు. రామాయంపేట మండలంలో ప్రజలకు టైఫాయిడ్ ఉన్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ద్వారా తెలుసుకున్నట్లు చెప్పారు. వాటర్ శాంపిల్స్ కూడా తీసుకుని టెస్ట్ కు పంపించడం జరిగిందని చెప్పారు శుక్రవారం జిల్లాలో ఫ్రైడే ఫ్రైడే చేపడుతున్నట్లు వివరించారు శనివారం ప్రత్యేక గ్రామసభ శానిటేషన్ పై నిర్వహిస్తున్నట్లు చెప్పారు అన్ని గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు ఫ్రైడే రైడేలో పాల్గొనాలని వివరించారు జిల్లాలో ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత పై దృష్టి సారించాలని నీళ్లు నిల్వ ఉండకుండా చూసుకోవాలని చేతులు సబ్బుతో శుభ్రంగా కడుకోవాలని ప్రభుత్వ యంత్రాంగం తరపున సీజనల్ వ్యాధుల నుండి ప్రజలను రక్షించడానికి పగడ్బందీగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.పరిసరాల పరిశుభ్రత పై ప్రత్యేక దృష్టి సారించామని చెప్పారు జ్వర పీడితులు ఇంటింటా సర్వేలో భాగంగా ఆశ, ఏఎన్ఎం ,మెడికల్ ఆఫీసర్ సమన్వయంతో నిర్వహిస్తున్నామన్నారు. ప్రజల రక్త నమూనాల ద్వారా వ్యాధుల తీవ్రతను బట్టి జిల్లా ఆస్పత్రికి రిఫర్ చేసి చికిత్సలు అందిస్తామన్నారు. జిల్లాలో డెంగ్యూ కేసులు తక్కువగా ఉన్నాయని, దోమల నివారణకు పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారించాలన్నారు. ప్రభుత్వానికి మెడికల్ సిబ్బందికి పంచాయతీ అధికారులకు ప్రజలు సహకారం అందించాలన్నారు . ప్లేట్లెట్స్ తగ్గితే డెంగ్యూ అని ప్రజలు భయభ్రాంతులకు గురి కావద్దని ప్రజారోగ్య రక్షణ పై వైద్య ఆరోగ్యశాఖ శాఖ చర్యలు తీసుకుంటుందన్నారుఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి బి శ్రీరామ్ సంబంధిత వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు

## ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం ప్రవేశపెట్టి నటువంటి రుణమాఫీ ప్రక్రియ సజావుగా సాగేందుకు అన్ని చర్యలు

- రుణమాఫీ ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి ఆంజనేయులు గురువారం రామాయంపేటలోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస బ్యాంక్ ను జిల్లా కలెక్టర్ సందర్శించి రుణమాఫీ ప్రక్రియ మరియు అమలు విధానాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రుణమాఫీ ప్రక్రియలో భాగంగా ఎంత మందికి రుణాలు మంజూరైనవి, మంజూరైన రుణాలలో మళ్ళీ ఎంతమంది రెన్యువల్ చేసుకున్నారు, ఎంతమందికి రుణాలు తిరిగి మంజూరు చేశారు వంటి విషయాలను బ్యాంకు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ృ అదేవిధంగా రుణమాఫీ కి సంబంధించి రైతులకు కలిగేటువంటి సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేయాలని మరియు రైతులకు రుణమాఫీ సంబంధించిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు స్వీకరించి పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా రుణమాఫీ ప్రక్రియలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా, సకాలంలో రుణాలు అందుతున్నయ, బ్యాంకు అధికారుల నుండి ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా మరియు వరి నాట్లు పడుతున్నాయా రైతులకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉన్నాయా వంటి విషయాలను రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి రుణమాఫీ ప్రక్రియ సజావుగా సాగేందుకు అన్ని చర్యలు చేపడుతున్నామని వ్యవసాయ శాఖ మరియు సహకార శాఖ బ్యాంకు అధికారులతో కలిసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వేగవంతంగా రుణమాఫీ ప్రక్రియ జరిగేందుకు పంట రుణాలను త్వరితగతిన రెన్యువల్ చేసేందుకు పటిష్ట చర్యలు చేపడుతున్నామని అన్నారు. రైతులకు రుణమాఫీ సంబంధించి ఎలాంటి సందేహాలు సమస్యలు ఉన్న నేరుగా వ్యవసాయ శాఖ మరియు బ్యాంకు అధికారులను సంప్రదించాలని చెప్పారు. అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీకి సంబంధించిన డబ్బులు వారి అకౌంట్లో జమ చేయబడుతాయని రైతుకు ఎలాంటి సందేహాలు ఉన్న వారి ఆధార్ వివరాలు తెలియజేసి వ్యవసాయ శాఖ ద్వారా రూపొందించినటువంటి రుణమాఫీ వెబ్సైట్ నందు వ్యవసాయ శాఖ అధికారుల ద్వారా తెలుసుకోవచ్చని రైతులకు సూచించారు. రామయంపేట మండల వ్యాప్తంగా మొదటి విడతగా లక్ష రూపాయలు లోపు వంట రుణం కలిగిన రైతులు మండల వ్యాప్తంగా 2613 మంది రైతులకు గాను వివిధ బ్యాంకుల ద్వారా 13.61కోట్ల రూపాయలు విడుదల చేయగా అందులో 2599 మంది రైతుల ఖాతాల్లో 13.57 కోట్ల రూపాయలు జమ చేయబడినవి అన్నారు.



వివిధ సాంకేతిక కారణాలవల్ల 14 మంది రైతులకు సంబంధించి 0.04కోట్ల రూపాయలు జమ కావాల్సి ఉందని వివరించారు జిల్లావ్యాప్తంగా మొదటి విడతగా లక్ష రూపాయలు లోపు పంట రుణం కలిగిన రైతులు జిల్లా వ్యాప్తంగా 47 978 మంది రైతులకు గాను వివిధ బ్యాంకుల ద్వారా 238.81 కోట్ల రూపాయలు విడుదల చేయగా అందులో 47611 మంది రైతుల ఖాతాల్లో 237.5 కోట్ల రూపాయలు జమ చేయబడినవి పేర్కొన్నారు. వివిధ సాంకేతిక కారణాలవల్ల 362 మంది రైతులకు సంబంధించి 1.3 కోట్ల రూపాయలు జమ కావాల్సి ఉందని చెప్పారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాజ నారాయణ బ్యాంకు మేనేజర్ నందకిషోర్ తో పాటుగా వ్యవసాయ విస్తరణ అధికారి రాజు మరియు బ్యాంకు సిబ్బంది రైతులు పాల్గొన్నారు

## రెండు హెలికాప్టర్లు ఢీ.. ఇద్దరు పైలట్లు మృతి!



పశ్చిమ ఆస్ట్రేలియాలో గురువారం రెండు హెలికాప్టర్ల ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఇద్దరూ తీవ్రంగా గాయపడి మృతి చెందినట్లు స్థానిక అధికారులు తెలిపారు. రెండు హెలికాప్టర్లలో ఇద్దరు పైలట్లు మాత్రమే ఉన్నట్లు తెలుస్తోంది. కింబర్లీ ప్రాంతంలోని చిన్న పట్టణమైన క్యాంబ్లిన్‌లోని మౌంట్ అండర్సన్ స్టేషన్ సమీపంలో ప్రమాదం జరిగినట్లు ఆస్ట్రేలియా పోలీస్ ఫోర్స్ తెలిపింది. ఈ ఘటనపై పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.